# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 15 జనవరి , 2026 | పేజీలు : 06




వివరాలు మెయిన్‌లో

క్రీడల ద్వారా ఆరోగ్యంతో పాటు, సామాజిక బాధ్యత

## నెల్లిబండ గుట్టపై

# ఆదిమానవుడి అడుగుజాడలు



**ప్రజాపక్షం/నకిరేకల్ :** సాధారణంగా కొండలు ప్రకృతి సౌందర్యానికి ప్రతీకలుగా నిలుస్తాయి.కానీ నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలంలోని నెల్లిబండ గుట్ట మాత్రం ప్రకృతి అందంతో పాటు సంస్కృతి,చరిత్రలను తన ఒడిలో దాచుకున్న అరుదైన ప్రదేశంగా నిలుస్తోంది.నకిరేకల్ గడ్డపై వేల ఏళ్ల మానవ పరిణామక్రమానికి మాన సాక్షిగా నిలిచింది ఈ గుట్ట. ఇది కేవలం రాళ్ల సమూహం కాదు.కొత్త రాతియుగం నుంచి ఇనుపయుగం,ఆ తరువాతి చారిత్రక కాలాల వరకు విస్తరించిన మానవ జీవన గాథను తన రాళ్లలో భద్రపరుచుకున్న ఒక అపూర్వమైన ఓపెన్ ఎయిర్ మ్యూ జియం. చరిత్ర అనేది పుస్తకాల పుటల్లోనే పరిమితం కాదు. మనం నడిచే నేల అడుగున,మన కళ్లముందే నిశ్శబ్దంగా నిద్రపోతున్న సత్యమే చరిత్ర. కాలం తన జ్ఞాపకాలను భద్రంగా దాచుకునేందుకు ఎంచుకున్న సహజ డైరీలే ఇలాంటి గుట్టలు అటువంటి ఒక విలువైన చారిత్రక పేజీయే నెల్లిబండ గుట్ట వేల ఏళ్ల ప్రయాణంలో ఎన్నోసామ్రాజ్యాలు అంతరించిపోయాయి. ఎందరో రా జులు కాలగర్భంలో కలిసిపోయారు.కానీ నకిరేకల్ గడ్డపై నిలిచిన ఈ శిలలు చెక్కుచెదరని సాక్ష్యాలుగా నిలిచాయి.ఇవి కేవలం రాళ్లు కాదు నాగరికత నేర్చుకుంటున్న వేళ ఆదిమానవుడు వేసిన తొలి అడుగుల గుర్తులు,ఇనుపయుగపు మనిషి తన ఆత్మీయు ల జ్ఞాపకార్థం నిర్మించిన శిలాసమాధులు, ప్రకృతి శక్తులను దైవంగా భావించిన ఆదిమసంస్కృతికి అ ద్దం పట్టే ఆనవాళ్లు.ఒక వైపు గడిచిపోయిన కాలం మరోవైపు మాయమవుతున్న చరిత్ర.ఈరెండింటి మధ్య నెల్లిబండ గుట్ట మనల్ని ఒక ఆలోచనాత్మక ప్రయాణానికి ఆహ్వానిస్తోంది.తెలంగాణ కొత్త చరి త్ర అన్వేషణ సభ్యుడు రాగి మురళి,జర్నలిస్ట్ గడగో జు రవీంద్రాచారి అన్వేషణలో వెలుగులోకి వచ్చాయి.

**డోల్మన్ సమాధులు**

**ఇనుపయుగపు అద్భుత నిర్మాణాలు**

రాతి గూళ్లలా కనిపించే నిర్మాణాలను డోల్మన్ సమాధులుగా గుర్తించారు.ఇవి సుమారు మూడు నుంచి నాలుగు వేల సంవత్సరాల నాటి ఇనుపయుగ ఆనవాళ్లు.భారీ రాళ్లను నిలువుగా అమర్చి, వాటిపై మరో పెద్ద రాయిని బల్లలా ఉంచి సమాధులుగా నిర్మించడం అప్పటి మనిషికి ఉన్న అసాధారణ నిర్మాణ పరిజ్ఞానాన్ని చూపిస్తుంది.

**నూరుడు గుంటలు( రాక్ గ్రూస్)**

**కొత్త రాతియుగపు జీవన సూచికలు**

కొండపై రాళ్లలో కనిపించే చిన్న చిన్న గుంటలను నూరుడు గుంటలు(రాక్ గ్రూస్)అంటారు.ఇవి కొత్త రాతియుగానికి చెందినవి,సుమారు ఆరు నుంచి ఏడు వేలసంవత్సరాల నాటిఆనవాళ్లు.ఆదిమానవులు రాతి పనిముట్లను పదును పెట్టడానికి, ధాన్యాలను నూరేందుకు ఈ గుంటలనుఉపయోగించారని పరిశోధకులు భావిస్తున్నారు. ఇవి అప్పటి మానవ జీవన విధానానికి కీలక ఆధారాలు.

**భైరవి దేవత భైరవుని శిల్పం**

సహజ శిలలో ఆరాధన శక్తి కొండపై సహజంగా ఏర్పడిన ఒక శిలా ఆకృతి భైరవి దేవతగా తలపిస్తుంది.దీన్ని ఆదిమ ప్రజలు ఆరాధన చేశారు. మరొక శిల్పం స్పష్టంగా భైరవుని రూపంగా కనిపిస్తుంది. ఇది వెయ్యేళ్లకు పైగా చరిత్ర కలిగిన శిల్పంగా, నిరంతర మానవ నివాసం మరియు ఆరాధనా సంప్రదాయం తరతరాలుగా కొనసాగిన విషయాన్ని సూచిస్తుంది.

**నెల్లిబండ గుట్ట :** కాలాల సంగమానికి నిలువెత్తు నిదర్శనం ఒకే గుట్టపైకొత్త రాతియుగపు జీవన ఆనవాళ్లు ఇను పయుగపు శిలాసమాధులు ఆ తరువాతి కాలపు శిల్ప ఆరాధనమూడు వేర్వేరు కాలాలు ఒకేస్థలంలో కలిసిన అరుదైన చారిత్రక దృశ్యాన్ని నెల్లిబండ గుట్ట అందిస్తుంది. ఇవి చెబుతున్నది ఒక్కటే ఈ నేలపై ఆదిమానవుడు సంచరించాడు,జీవించాడు, ఆరాధించాడు.

**చరిత్ర కాదు..మన బాధ్యత**

ఈ ఆనవాళ్లు కేవలం చరిత్ర పుస్తకాలలో ఉండాల్సినవి కాదు. ఇవి మన నేలకి చెందిన గర్వకారణాలు. అవగాహన లేకపోవడం, నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి అమూల్యమైన వారసత్వ సంపద రోజురోజుకు నశిస్తోంది.ఈ చారిత్రక సంపదను కాపాడుకోవడం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు మనందరి సామూహిక బాధ్యతనెల్లిబండ గుట్టను సంరక్షించుకుంటే రాబోయే తరాలకు మన గతాన్ని గర్వంగాఅందించగలుగుతాం.నెల్లిబండ గుట్ట మన చరిత్ర.. మన వారసత్వం..మన బాధ్యత.

### జర్నలిస్టులు రాసే ప్రతి అక్షరం

## ‘ప్రజలపక్షం’

అవినీతి అక్రమాలను

నిర్భయంగా వెలుగులోకి తీయాలి

‘ప్రజాపక్షం’ క్యాలెండర్

ఆవిష్కరణలో ఎమ్మెల్సీ నెల్లికంటి



వివరాలు మెయిన్‌లో

## సంక్రాంతి శుభాకాంక్షలు

### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** భోగభాగ్యాలతో భోగి సకల సంపదలతో సంక్రాంతి కన్నుల పండుగగా కనుమను జరుపుకోవాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.భోగి మంటలు,గాలిపటాల సందళ్ళతో పాటుగా తెలంగాణ సంప్రదాయ సకినాల పిండివంటలతో ఈమూడు రోజులు కోలాహలంగా ఉంటుందని వివరించారు.తమ కుటుంబ సభ్యులు, బంధు, మిత్రులతో కలిసి ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరారు.అదేవిధంగా ప్రమాదకరమైనా మాంజను వాడవద్దని, పతంగులు ఎగురవేసి సందర్భంలో చాలా జాగ్రత్తగా ఎగురవేయలని సూచించారు.

## రెడ్డి పరివార్ సంక్రాంతి సంబరాలు



**ప్రజాపక్షం/చింతలపాలెం :** తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు సంక్రాంతి ముగ్గులు ప్రతిక అని ఎస్ఐ సందీప్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రెడ్డిపరివార్ చింతలపాలెం ఆధ్వర్యంలో నిర్వహించిన స్లో బైక్ రైడింగ్, తాడు లాగుట, సంక్రాంతి ముగ్గుల పోటీలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. బహుమతులను కాకునూరి రాంరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు ఉస్తెల నారాయణరెడ్డి దేవాలయ చైర్మన్ అంబటి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## అల్వాలపురం వీధుల్లో పండుగ సందడి



**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** రంగు రంగుల ముగ్గులతో మండలంలోని అల్వాలపురం గ్రామంలోని వీధులలో పండుగ సందడి నెలకొంది. బుధవారం హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతురాజు సత్యనారాయణ, జోగిని మాత కళా స్వామి ముఖ్య అతిధులుగా హాజరై ముగ్గుల పోటీలను పరిశీలంచి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చివ్వెంల :** మండలంలోని గుంపుల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొనతం సైదిరెడ్డి అధ్యక్షతన జరిగిన భోగి పండుగ సందర్భంగా గుంపుల గ్రామంలో ముగ్గుల పోటీలు పెట్టడం జరిగింది. ఇట్టి ముగ్గుల కార్యక్రమాన్ని ఆయన సందర్శించి ముగ్గుల పోటీదారులు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొల్లికొండ గోపి, బుడిగం లింగయ్య, దొనకొండ సతీష్, బొల్లికొండ గోపిచంద్, ఇంద్రగంటి చందు, ఆరుట్ల సునీల్, గోపినాథ్, మధు పాల్గొన్నారు.

# పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అర్హులైన నిరుపేదలం దరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు అందించి ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధ వారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదల కోసం కట్టించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు వృధాగా ఉన్నాయని, వాటిలో మౌలిక సదుపాయాలు కల్పించి తక్షణమే లబ్ధిదారు లకు పంపిణీ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇస్తా మని ఎన్నికల్లో ప్రకటించిందని కాని రెండు సంవత్స రాలైనా ఇప్పటివరకు అందించలేదన్నారు. వెంటనే పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు అందించాలని లేనట్ల యితే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. కార్యక్రమంలో డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, రొండి శ్రీని వాస్, పరుశురాములు, వినోద్‌నాయక్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదాదేవి కళ్యాణం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** అంగరంగ వైభవంగా గోదా దేవి కళ్యాణాన్ని వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. బుధవారం మండలంలోని కల్మల్ చెర్వు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవి రంగానాధుడు కళ్యాణం మంగళవాయి ద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఉదయం నుండి స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, ఎదుర్కొళ్లు, భక్తిగీతాలు కళ్యాణ ఘట్టాలతో నామస్మరణతో ఆలయం ఉత్సవ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పూజా రులు వినయాచార్యులు, రాజన్ శ్రీనివాసచార్యులు, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడికి ఘన సన్మానం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఇటీవల నూతనంగా ఏర్పడిన ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొండా సైదులుగౌడ్, ప్రధాన కార్యదర్శి ఎల్లావుల వెంకటేష్‌ను గరిడేపల్లి మండలం లోని గారకుంటతండా గ్రామానికి చెందిన హెచ్‌ఎస్ ఎస్ బ్రదర్స్ సభ్యులు, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరె క్టర్ గుగులోతు నీలా హెమ్లా నాయక్ ఆధ్వర్యంలో బోగి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. మండల పరిధిలో జరుగుతున్న వాస్త వాలను వెలుగులోకి తెస్తున్న విషయాలను ప్రజలకు చేరవేస్తున్న సందర్భంగా వారికి ప్రత్యేకంగా శుభాకాం క్షలు తెలిపి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు గుగులోతు సందీప్‌నాయక్, గుగు లోతు నరేందర్, బచ్చలకూరి కోటయ్య, కేతావత్ నాగ రాజు పాల్గొన్నారు.

# గోదా రంగనాథ స్వాముల కళ్యాణం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిల్లా కేంద్రం పరిధిలోని హైద రాబాదు రోడ్డు చంద్రగిరి విలాస్ కాలనీలో ఉన్న వెంకటే శ్వర స్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం నరసింహ చార్యులు ఆధ్వర్యంలో బుధ వారం గోదా రంగ నాద స్వామి కళ్యాణం నిర్వహిం చారు. అమ్మవారి తరపున నా ఫోను పెద్ద గణేష్ ప్రమీల దంపతులు, రంగనాథ శ్రీ తరపున సాయి శ్రీనివాస్ కిన్ ద శ్రీ దంపతులు పాల్గొని కళ్యాణం జరిపించారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన చౌడోజు ధనలక్ష్మి,లావణ్య,లోడంగి కవిత లకు బహు మతులు అందజేశారు, అనంతరం అన్న ప్రసాదం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పాల బిందెల వెంకటేశ్వర్లు, దేవాలయ కమిటీ అధ్య క్షుడు కంభంపాటి సత్తయ్య, నాయకులు గోవింద సుధాకర్, వీరెల్లి చంద్రశేఖర్, లొడంగి గోవర్ధన్ , పున్న కృష్ణ, నరేష్, నర్సిరెడ్డి, శ్రీనివాస్,వెంకన్న, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాండ్ కళాకారుల సంక్షేమానికి బడ్జెట్లో నిధులు కేటాయించాలి



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట** : తెలంగాణ బ్యాండ్ వాయిద్య కళాకారుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి, వారి సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటా యించాలని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి దంసిరామ్ యాదగిరి డిమాండ్ చేశారు. బుధవారం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి పాదాల చెంత తెలంగాణ బ్యాండ్ వాయిద్య కళాకా రుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2026 నూ తన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అన్ని శుభకార్యాలకు మంగళ వాయిద్యాలు అందించే కళా కారుల జీవితాలు నేడు చీకటిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కళాకారుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం తక్షణమే కింది చర్యలు చేపట్టి గుర్తింపు కార్డులు ప్రతి బ్యాండ్ కళాకారుడికి ప్రభుత్వమే ఐడెంటిటీ కార్డులు జారీ చేయాలన్నారు. 50 ఏళ్లు నిండిన ప్రతి కళాకారుడికి వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలి రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన లేదా మరణించిన కళాకారుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చెన్ రాజు శేఖర్, ముదిగొండ రాజశేఖర్, మొగిల్లా మహేష్, చల్ల బాలనర్సింహ, మేడిపల్లి ఆగయ్య, జూపల్లి శ్రీను, దన్సిరం సోములు, వెంకటేష్, నర్సింలు, బాల రాజ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం



**ప్రజాపక్షం/చివ్వెంల** : తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకాన్ని లబ్ది దారులందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బొల్లికొండ సైదులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పావని మహేష్, మాజీ ఉపసర్పంచ్ పెద్ది అంజయ్య గౌడ్, వార్డు మెంబర్లు కొనకంచి మల్లయ్య, సైదులు, దుర్గయ్య పాల్గొన్నారు.

# రోగులకు పండ్ల పంపిణీ

**ప్రజాపక్షం/మోటకొండూర్** : బోట్ల సుశీల ఎల్లయ్య వర్ధంతి సందర్భంగా బోట్ల సుశీల ఎల్లయ్య పౌండేషన్ చైర్మన్ బోట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మోటకొండూర్ పిహెచ్‌సిలో రోగులకు పండ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వంగాల స్వామి, 3వ వార్డు సభ్యులు వంగపల్లి సౌందర్య మహేందర్ పాల్గొన్నారు.



# వాలీబాల్ టోర్నమెంట్

**ప్రజాపక్షం/రామన్నపేట** : మునిపంపుల గ్రామంలో బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏలూరి కుమార స్వామి జ్ఞాపకార్థం బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి వాలీబాల్ టోర్నమెంట్‌ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, మునిపంపుల మాజీ సర్పంచ్ బిజెపి సీనియర్ నాయకులు కట్ట యాదయ్య, సభాఅధ్యక్షులు సుదీర్, ప్రభాకర్ చారి, రామ్ లక్ష్మ య్య, శ్యాంసుం దర్, జంగీర్, వెంకట్, రామలక్ష్మ య పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం)** : మండల కేంద్రానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు పంజాల ఐలయ్య గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎలిమినేటి లక్ష్మి గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుల దశదినకర్మ సందర్భంగా వారి కుటుంబ సభ్యు లకు గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ పరామర్శించి తమ వంతుగా ఒక్కొక్కరికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. బిఆ ర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.





# బిసిలకు 42శాతం నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సంక్రాంతి పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీలకు 42శాతం నామినేటెడ్ పదు వులు ఇవ్వాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. బుధవారం ఆయన పట్టణంలో ఏర్పాటు చేసిన సమావే శంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమైన పదవులన్ని కేవలం ఒకే సామాజికవర్గానికి కేటాయిస్తూ కాంగ్రెస్ పార్టీ సామా జిక న్యాయం పాటించడం లేదని ఆరోపించారు. మీ చేతిలో మీరు ఇచ్చే అవకాశం ఉన్న పదవులు ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్ని కల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామనం విడ్డూరంగా ఉందన్నారు. 60శాతానికి పైగా ఉన్న బీసీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత లేని పోస్టులే ఇస్తున్నారని అన్నారు. ఓట్లు బీసీలవి అధి కారం మాత్రం కొన్ని కులాల వారే అనుభవిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, దొనేటి శేఖర్, గంటా రాంబాబుయాదవ్, కన్నెబోయిన వినయ్‌యాదవ్, గుండు గోపికృష్ణ తదితరులు ఉన్నారు.

# పతంగుల పంపిణీ



**ప్రజాపక్షం/రామన్నపేట** : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్న పేట మండల పరిధిలోని ఇంద్రపాల్ నగరం గ్రామంలో గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ గ్రామ ప్రజలందరికీ భోగి శుభాకాంక్షలు తెలియచేసి సంక్రాంతి పండగ ఆనందత్వాలతో జరుపుకోవాలని గ్రామపంచాయతీ ఆవరణలోపతంగి (కైట్స్) పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, ఇందిరా మెమోరియల్ చైర్మన్ గర్దాస్ శ్రీనివాస్, సింగన బోయిన గణేష్, చిన్నపాక శ్రీనివాస్, వార్డ్ మెంబర్లు, సీనియర్ నాయకులు, యువ కులు, చిన్నారులు పాల్గొన్నారు.

# మహిళలకు బహుమతుల ప్రదానం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం)** : మండల కేంద్రంలో సంక్రాంతి సందర్భంగా నేతాజీ యువజన మండలి, శివాజీ యూత్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, ఉప సర్పంచ్, శివాజీ యూత్ అధ్యక్షులు మజ్జిగ నరేష్, నేతాజీ యువజన మండలి అధ్యక్షులు దొంతరబో యిన మురళీకృష్ణ పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/మోటకొండూర్** : మోటకొండూరు మండలం లోని అమ్మనబోలులో గౌడ యువజన సంఘం నూతన సంవత్సర క్యా లెండర్‌ను అమ్మనబోలు, అబిద్‌నగర్‌ల సర్పంచ్‌లు మామిడాల నర్సమ్మ, నాయిని అమరావతిలు ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో బబ్బూరి మనోజ్, బీస వెంకటేష్, కాసుల లవన్ రెడ్డి, సింగ నబోయిన మల్లేష్, మామిడాల మల్లయ్య, ఉప సర్పంచ్ కోల కృష్ణ, నాయిని రామ చంద్రారెడ్డి, ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, గౌడ యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామ నివాసి కుంచం ఎల్లమ్మ అకాల మరణం చెందగా వారి కుటుంబానికి ఇబ్రాహింపురం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బూరుగు మధుసూదన్ రెడ్డి రూ.5000 ఆర్థిక సహాయాన్ని పార్టీ నాయకుల ద్వారా అందచేసి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం లక్ష్మణ్, పిడుగు వెంకటస్వామి, తూటి మహిపాల్, బత్తుల హరినాథ్, నాగారం నర్సింహులు పాల్గొన్నారు.

## ఘన సన్మానం



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** నూతనంగా ఆత్మకూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, వార్డ్ మెంబర్లు పైల ప్రసన్న, గడ్డం సతీష్, నాతి శంకరమ్మ, లోడి సోములు, బూడిద శేఖర్, ఎలాగందుల సైదులు, గట్టు విశాల్, రంగ సంధ్యారాణి, రాగటి మత్స్యగిరి, నోముల రజితకు పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మేకపోతుల స్వామి, సభ్యులు సామ ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

## ప్రశాంత్‌ను సన్మాకం



**ప్రజాపక్షం/ఆత్మకూరు(ఎం)** : గ్రామపంచాయతీ ఎన్నికలలో మూడవ వార్డు సభ్యురాలుగా గెలుపొందిన పైళ్ళ ప్రసన్న ప్రశాంతును రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళి, ఉపాధ్యక్షులు ఎలిమినేటి నరేష్, ప్రధాన కార్యదర్శి పైళ్ళ ప్రశాంత్, మాజీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ, ఐలమ్మ విగ్రహ కమిటీ అధ్యక్షులు ఎలిమినేటి నాగేష్, సభ్యులు ఎలిమినేటి ఎలేందర్, పోతుగంటి ఉప్పలయ్య పాల్గొన్నారు.

## క్రీడల్లో నైపుణ్యం సాధించాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** నేటి యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా నైపుణ్యం సాధించాలని బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, చింతకుంట్ల సర్పంచ్ కావటి వెంకటేష్‌లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పంది హరికృష్ణ, పిల్లి పరమేష్, పంది శ్రీరాములు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పోటీ




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సూర్యాపేట పట్టణంలోని అన్ని వార్డుల నుండి జనసేన పార్టీ అభ్యర్థులను బరిలోకి దించుతున్నట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి మేకల సతీష్ రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రితిక ఇన్ బ్యాంకెట్ హాల్‌లో నిర్వహించిన జనసేన పార్టీ మున్సిపాలిటి ఎన్నికల సన్నాహక సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జనసేన పార్టీ అధినేత, ఏపి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రానున్న మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు చెప్పారు. బిజెపితో పొత్తుపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో జనసేన మద్దతుదారులు సాధించిన విజయం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు. అదే స్పూర్తితో మున్సిపల్ ఎన్నికల్లో సత్తాచాటుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. జనసైనికులు ఇంటింటికి వెళ్లి పార్టీ ఆశయాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.

# యువకులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలి



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : యువకులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని సిఐ జి రాజశేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని భక్తళాపురం గ్రామంలో చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ క్రీడా పోటీలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. క్రీడలు దేహదారుడ్యానికే కాదు మానసిక ప్రశాంతతకు ఉపయోగపడుతాయని అన్నారు. యువత ఆట పాటల్లో ముందు ఉండాలని కానీ నేటి యువత మత్తుపానియాలకు అలవాటు పడి ఉజ్వల భవిష్యత్తును బుగ్గిపాలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ వాడపల్లి నరసింహరావు, పెన్‌పహాడ్ ఎస్ఐ గోపికృష్ణ, మాజీ ఎంపిపి నెమ్మాది బిక్షం, చైతన్య వేదిక సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి ఉపేందర్, జుట్టు కొండ గణేష్, బుస్సా రామయ్య, క్రాంతి, గోపాల్ దాస్ శ్రీరాములు, నెమ్మాది కృష్ణ పాల్గొన్నారు.

# ఉద్యోగ సహకార సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం



**ప్రజాపక్షం/అడ్డగూడూరు**: మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో ఉద్యోగ సహకార సంఘంను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంఘం గ్రామానికి చేయూతగా ఉంటూ పలు అభివృద్ధి కార్యక్రమాలు పాఠశాలలో చేశారు. గౌరవ అధ్యక్షులు ఎస్కే అబ్బాస్ అలీ, అధ్యక్షులుగా కంచుగట్ల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా దామెర్ల వీరయ్య, కోశాధికారిగా బొమ్మగాని భద్రయ్య, ఉపాధక్షులుగా బండి బిక్షం, కంచుగట్ల రాధిక, కార్యదర్శులుగా కేసారపు ఆంజనేయులు, శివకోటి వరప్రసాద్, కార్యవర్గ సభ్యులు కానుగుల రాము, కందుకూరి అంజయ్య, కంచుగట్ల వెంకన్న, పొన్నాల రమేష్, బొమ్మగాని వీరెందర్, దామెర్ల వెంకన్న, బండి వినయ్, కేసారపు రవి, బండి నర్సయ్య, బండి నాగరాజు, ఓర్సు సంతోష్, కంచుగట్ల శ్రీశైలం, పొన్నాల శేఖర్, బండి విక్రమ్, పొన్నాల భగత్, అనంతుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గోదా రంగనాథ స్వామి కల్యాణం



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్** : మండల కేంద్రంలోని సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీరెడ్డి హాజరై శ్రీ గోదా రంగనాథుల స్వామివారి కళ్యాణ తలంబ్రాలను మంగళ వాయిద్యాలతో పూర్ణ కుంభం,వేదమంత్రాలతో సమర్పించి అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం ఆ యన పలువురు నాయకులను గ్రామ పెద్దలను శాలువాలతో సన్మానించి గ్రామస్తులకు భక్తులకు భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ చంద్రశేఖర్,గ్రామ సర్పంచ్ పగడాల పున్నమ్మ,సైదులు యాదవ్,దేవస్థాన కమిటీ చైర్మన్ శాగం నాగిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ నాయక్ పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి చేస్తా : ఉలుపాల

**ప్రజాపక్షం/చింతపల్లి** : తీదేడు గ్రామాభివృద్ధికి తన శాయాశక్తుల కృషి చేస్తానని ఆగ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తీదేడు గ్రామంలో సర్పంచ్ స్వప్నశేఖర్‌రెడ్డి రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చి చెట్లను జెసిబి సహాయంతో బుధవారం తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని అందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని ఆమే కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య, ఉలుపాల శేఖర్‌రెడ్డి, రమణారావు, పాపయ్య, పార్వతమ్మ, యాదగిరి, కృష్ణగౌడ్, అలివేలు, సోమయ్య, కళమ్మ, ముత్తయ్య, పద్మపరమేష్, సీమర్ల శ్రీను, ఆంజనేయులు, జనార్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.





## సంస్కృతి, పండుగలని కాపాడుకుందాం

**ప్రజాపక్షం/సూర్యాపేట** : నేటితరం యువత మన సంస్కృతులను, పండుగలను కాపాడుకోవల్సిన అవసరం ఉందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో విద్యానగర్ రామ్మూర్తి హాస్పటల్ దగ్గర భోగి పండుగ సందర్భంగా భోగి మంటలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటున్నారని అన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ సందర్భంగా అందరి ఇళ్లల్లో శుభాలు జరగాలని కోరుకుంటున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గాయత్రి, గుడిపూడి వెంకటరమణ, కందిమల్ల మధుసూదన్, పుట్ట వెంకన్న, బోనగిరి ప్రేమ్‌కుమార్, శ్యామ్, లక్ష్మి, శ్రీదేవి పాల్గొన్నారు.

## యువత క్రీడలపై మక్కువ చూపాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** నేటి యువత చదువుతో పాటు క్రీడలపై మక్కువ చూపాలని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి, ఎస్ఐ అజ్మీరా రమేష్‌లు అన్నారు. డివిజన్ స్థాయిలో నిర్వహించిన భవ్య వాలీబాల్ టోర్నమెంట్‌లో గెలిచిన ప్రథమ, ద్వితీయ టీంలకు బుధవారం వారు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో 12వ వార్డు సభ్యులు అందుగుల పూజ వెంకటేష్, లతీఫ్, హబీబ్, నవీన్, భరత్, ఆర్గనైజర్ వస్కుల గిరి, పసునూరి నరేంద్రచారి, ముత్యం, దాసు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎర్రవరం ఆలయాన్ని సందర్శించిన రాజమండ్రి న్యాయమూర్తి



**ప్రజాపక్షం/కోదాడ రూరల్** : మండలంలోని ఎర్రవరం దూలగుట్టపై వేంచేసియున్న బాలఉగ్ర లక్ష్మి నృసింహ స్వామి ఆలయాన్ని బుధవారం ఆంధ్ర రాష్ట్రం రాజమండ్రికి చెందిన సీనియర్ సివిల్ జడ్జి కర్రి ప్రకాష్ సత్యప్రియ దంపతులు సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆలయ నిత్యఅన్నదానానికి రూ.25వేలు విరాళాన్ని ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. అనంతరం ఆలయ కమిటి వారు వారిని జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్రి నిఖిల, ఉదయ పద్మిని, ఆలయ కోర్ కమిటి సభ్యులు భాషబోయిన భాస్కర్ రావు, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నాంపల్లి:** ఈనెల 18 నుండి మునుగోడు నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు నాంపల్లి వ్యవసాయ మార్కెట్ యాడ్‌లో నిర్వహించే కబడ్డీ పోటిలో అసక్తి క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలని బిజెపి అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా పిలుపు నిచ్చారు. .బిజెపి మండల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సంసాద్ క్రీడా మహోత్సవం వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల క్రీడాకారుల నుంచి కబడ్డీ టీంలుఈ నెల 17సాయంత్రం 5 గంటల వరకు నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్,ప్రధాన కార్యదర్శి పాలాగోని శ్రీకాంత్, పంగ ఈశ్వర్, కామిశెట్టి శ్రీను,మరుపాకుల శివ,వల్లపు కోటేష్, నాంపల్లి శివ,పాలగోని నాగరాజు పాల్గొన్నారు.



## ముత్యాల తలంబ్రాలు సమర్పించిన రమేష్ రెడ్డి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పట్టణంలోని శ్రీవేంకటేశ్వర స్వా మి దేవస్థానంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన శ్రీగోదా శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి దంపతులు ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారికి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామి వారి ఆశీస్సులను అందించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసం



**ప్రజాపక్షం/వేములపల్లి:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శరీర దౌర్ధ్యన్నీ పెంపొందిస్తాయని ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం సంక్రాంతి పండుగ సందర్భంగా మొల్కపట్నం గ్రామంలోని ఆల్ టైం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జేరిపోతుల మౌనిక సురేందర్ ఉప సర్పంచ్ పేరెల్లి రమణ నగేష్,వార్డ్ మెంబర్లు,ఆల్ టైం యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బహుమతులు అందజేత



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని వెల్మజాల, సుద్దాల, అనంతారం గ్రామాలలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్, కబడ్డీ క్రీడలలో విజయం పొందిన జట్లకు బుధవారం జిల్లా వైస్ చైర్మన్ గడ్డమీద పాండరి, రేఖా రెడ్డిల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు, ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దారుఢ్యం లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని, చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని వట్టిపల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన ఎడ్ల సురేశ్(30)తీవ్ర అనారోగ్యంతో మంగళవారం మరణించారు.సమాచారం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన కొడాల అల్వాల్ రెడ్డి అంత్య క్రియల నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు.




# గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** మండలంలోని పాలెం గ్రామంలో గల కూర్మగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో బుధవారం ఆలయ ధర్మకర్తలు గుండమరాజు శ్రీనివాసరావు,గుండమరాజు కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణం కనుల పండుగ జరిగింది. ఈకళ్యాణ మహోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా చందుపట్ల గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ మేడవరపు కిషన్‌రావు ఆధ్వర్యంలో రంగనాథ స్వామి కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచులు నోముల కృష్ణవేణి గోవిందరాజులు,దిగోజు లతా వెంకటాచారి, ఉప సర్పంచ్ కల్లేపల్లి విజయ్,టీపీసీసీ మ్యానిఫెస్టో కమిటీ సభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

**స్టాలిన్ రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే వీరేశం**

మండలంలోని నోముల గ్రామంలోని శ్రీవిజయ కనకదుర్గ దేవాలయ శాశ్వత చైర్మన్ ముసుకు స్టాలిన్



రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఆయన స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం స్టాలిన్ రెడ్డికి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్,నోముల సర్పంచ్ పోట్టబత్తుల జయమ్మ వెంకటేశం,ఉపసర్పంచ్ కోమటిరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి,నాయకులు లింగాల వెంకన్న,కొడదల లింగయ్య తదితరులు ఉన్నారు.

# ఘనంగా గోదాదేవి కల్యాణోత్సవం







**ప్రజాపక్షం/బీబీనగర్ :** పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో బుధవారం గోదాదేవి కల్యాణోత్సవం భక్తుల కరతాల ద్వనుల మధ్య వేద పండితుల మంత్రోత్సవంతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొని పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ టంటం లక్ష్మయ్య ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు నేరెళ్ల ఆంజనేయులు శర్మ, సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గోలి నర్సింహారెడ్డి, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వలిగొండ :** శ్రీ మచ్చగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వెంకటాపురం గ్రామం వలిగొండ మండలం యాదాద్రి భువనగిరి జిల్లా ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా దేవస్థానం యందు శ్రీ గోదా రంగనాథ స్వామి వార్ల కళ్యాణోత్సవం వేద పండితులచే అంగరంగ వైభవంగా కన్నుల పండుగ శ్రీ స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు తలంబ్రాలు దేవస్థానం ఈవో సెల్వత్రి మోహన్ బాబు సమర్పించారు. జంగారెడ్డిపల్లి వాస్తవ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అర్చకులు వెంకటాపురం గ్రామ సర్పంచ్ కర్ణ కంటి కలమ్మ యాదయ్య, వేములకొండ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట మండలంలోని దాతరుపల్లి గ్రామంలో బుధవారం శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. గ్రామ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిపించారు. ఘనంగా పట్టువస్త్రాల సమర్పణ కళ్యాణ మహోత్సవ సందర్భంగా గ్రామ సర్పంచ్ సరిత భాస్కర్ దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలు, ఒడి బియ్యం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రామన్నపేట :** మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీరాముల వారి ఆలయంలో ధనుర్మాసం భోగి సందర్భంగా బుధవారం గోదాదేవి కల్యాణ మహోత్సవం గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముదుదుడ్ల అనూష రమేష్, వార్డు సభ్యులు జెల్ల సూర్యకళ, గాదె శంకరయ్య పాల్గొన్నారు.

## క్రీడలతో ఉల్లాసం



**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని బోగారం గ్రామంలో గ్రామ యువ సర్పంచ్ కూనూరు సాయి కుమార్ గౌడ్ గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. యువత అన్ని రంగాలలో రాణించాలని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి క్రీడలు అవసరమని గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్స్ ఏర్పాటు చేసి క్రీడా పరికరాలను అందజేసి ఆటను ప్రారంభించారు. అనంతరం గ్రామ యువకులు సర్పంచ్, ఉపసర్పంచ్‌లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## భోగి మంటలు అజ్ఞానాన్ని తొలగించి వెలుగులు నింపాలి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** భోగి మంటలు అజ్ఞానాన్ని తొలగించి ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం భోగి పండుగను పురస్కరించుకుని తన నివాసం వద్ద ఘనంగా భోగి మంటల వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించారు. గంగిరెద్దుల ఆట విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వాటిని ఆయన తిలకించి కళాకారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చౌగోని శ్రీనివాస్,నాగులవంచ వెంకటేశ్వరరావు,రాచకొండ సునీల్,మురారి శెట్టి కృష్ణమూర్తి,యాసరపు వెంకన్న,బానోతు వెంకన్న,లింగాల వెంకన్న,గాదగోని కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీరేశం మీలో ఒక్కడే



**ప్రజాపక్షం/నకిరేకల్ :** స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం స్థానిక ప్రజల మధ్యే సాదాసీదా స్వభావాన్ని ప్రదర్శించారు. స్థానిక ఉడిపి హోటల్‌లో పార్టీ నేతలతో టిఫిన్ చేస్తూ,సామాన్యులతో నేరు గా కలసి సమస్యలు,అభిప్రాయాలు వింటూ మమేకమయ్యా రు. ఆకస్మిక రాకతో హోటల్ యాజమాన్యం,సిబ్బంది ఆశ్చర్యానికి లోనయ్యారు.ప్రజల మధ్య సరళంగా ఉండటం,వారి సమస్యలను అర్థం చేసుకోవడంలో ఆయన ప్రత్యేకత స్పష్టమైంది.మీలో నేనొక్కడినేఅనే భావనతో ప్రతీ వ్యక్తితో సమానంగా వ్యవహరిస్తూ ప్రజల మనసులు గెలిచారు.సాధారణ జీవనశైలి, వినయం,ప్రజల మధ్య ఉండటం రాజకీయ వ్యక్తిత్వానికి మరోసారి వెలుగునిచ్చింది.ప్రజలతో కలిసే సాదాసీదా జీవనశైలి, సహజత్వం నకిరేకల్‌లో ఆయనకి మరింత విశ్వాసాన్ని,అభిమానాన్ని తెచ్చింది.

## ప్రజలు భోగభాగ్యాలతో జీవించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రజలందరూ భోగభాగ్యాలతో ఆనందంగా జీవించాలని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆకాంక్షించారు.భోగి పండుగ సందర్భంగా బుధవారం నల్లగొండ పట్టణంలోని న్యూ వీటి కాలనీలో గల తమ నివాసం వద్ద భూపాల్ రెడ్డి అత్యంత ఆనందోత్సాహాల మధ్య భోగి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.కంచర్ల కుటుంబ సభ్యులతో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని భోగి మంటలు వేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బోనగిరి దేవేందర్,మాజీ కౌన్సిలర్‌లు రావుల శ్రీనివాస రెడ్డి,గుంన్‌రెడ్డి యుగంధర్ రెడ్డి,మాజీ ఎంపీపీ బొజ్జ వెంకన్న,గంజి రాజేందర్,శ్యాంసుందర్,రాపోలు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ మండలంలోని చందంపల్లి గ్రామంలో వరికుప్పల వెంకన్న ఇటీవల అకాల మరణం చెందడంతో బుధవారం. ఆ కుటుంబానికి తెలంగాణా ఉద్యమనేత యారా శ్రీను ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి పరామర్శించారు.ఆకుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యార రాములమ్మ,ముక్కామల్ల శ్రీను పాల్గొన్నారు.

# సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి



**ప్రజాపక్షం/మోతె :** తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు అన్నారు. బుధవారం మండలంలోని సిరికొండ గ్రామంలో ఆ సంఘం ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జంపాల స్వరాజ్యం, కిన్నెర పోతయ్య, బోడపట్ల హుస్సేన్, అక్కెనపల్లి వినయ్, మట్టిపల్లి మానస, కటారి పార్వతమ్మ, కుంటిగొర్ల గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలో మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు బుధవారం రోజు భోగి పండుగను సంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు విబిఆర్‌జి, నాలుగు లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణలకు సంభందించిన జివో బిల్లులను భోగి మంటలలో తగులబెట్టారు. పెద్దకాపర్తి గ్రామంలో మాజీ విద్యా కమిటి చైర్మన్ నీలకంఠం నరేష్ ఆధ్వర్యంలో భోగి మంటలు ఏర్పాటు చేశారు.



**ప్రజాపక్షం/మోతె :** మండలంలోని రాఘవాపురం గ్రామంలో మన గ్రోమోర్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు ఏరియా మార్కెటింగ్ మేనేజర్ తిరుపతిరెడ్డి చెప్పారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు గ్రామ సర్పంచ్ మద్ది మంజుల భాస్కర్ రెడ్డి బహుమతులను అందిజేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రోమోర్ మేనేజర్ రవి గౌడ్, ఉపసర్పంచ్ మండవ గోపయ్య, వార్డు సభ్యులు పోతయ్య, సురేష్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని బాదలాపురం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విజేతలకు డాక్టర్ ముప్వా రామారావుజ్యోతి అందచేశారు. కార్యక్రమంలో బహుమతుల దాత అవిరెండ్ల అరుణ్‌కుమార్, గ్రామ కార్యదర్శి ఝాన్సీ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని, మహిళలు అన్నిరంగాలలో ముందుండాలని తేర్యాల సర్పంచ్ మంత్రి లతా స్వామి అన్నారు. మొదటి బహుమతి మంత్రి కల్పన, బుంగపట్ల వసంత, రెండో బహుమతి శ్రీరాముల సారిక, మూడో బహు మతి బొజ్జ శ్రావణి, నల్ల తేజలకు పట్టు చీరలతో పాటు డిన్నర్ సెట్‌లు అందించారు.





**ప్రజాపక్షం/అర్వపల్లి :** సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని మండలంలోని రామన్నగూడెం గ్రామ పంచాయితీ పరిధిలో మహిళలకు, చిన్నారులకు ముగ్గుల పోటీని నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన మహిళలకు, చిన్నారులకు గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవీందర్, వార్డు సభ్యులు తవిటి సైదులు, శారద పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వేములపల్లి:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రావులపెంటలో బుధవారం అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని ఎస్సై డి వెంకటేశ్వర్లు సర్పంచి చంద్రయ్యతో కలిసి ప్రారంభించి మాట్లాడారు.పండుగలు సాంస్కృతిక సాంప్రదాయాలకు నిలయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సందరబోయిన చంద్రయ్య,ఉపసర్పంచ్ పళ్ళ గోవర్ధన్ వార్డ్ నెంబర్ ఇంద్రవల్లి నవ్య నరేష్, మాజీ ఉపసర్పంచ్ తరి సైదులు,కోలాటం మాస్టర్ పల్లా ప్రసాద్,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నకిరేకల్ :** చెర్వుఅన్నారం గ్రామంలో విశ్వహిందూ పరిషత్,మాతృశక్తి ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. మహిళలు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి.ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు ఎస్ఎల్ఎన్ స్వామి వస్త్రలయం,న్యూ జ్యోతి వస్త్రలయం సహకారంతో బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ఖండ కార్యవాహ దాసరి శంకర్, విహెచ్‌పి మాతృశక్తి జిల్లా సత్సంగ్ ప్రముఖ్ దాసరి సులోచన ఉన్నారు.



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని ఇంద్రపాలనగరంలో సంక్రాంతి సంబురాలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా స్థానిక హైస్కూల్‌లో క్రీడా పోటీలు నిర్వహించారు. గ్రామస్థాయి క్రికెట్ పోటీలను టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, గర్దాస్ శ్రీనివాస్, సింగనబోయిన గణేష్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. మహిళలు వివిధ రూపాల్లో ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉడుత అశ్వినీ ఉపేందర్ గారు, దూసరి లత గణేష్ గారు, కడారి వేంకటేష్ గారు, దుర్గపతి శ్రీనివాస్, ఉడుత బాలస్వామి, మెరుగు మహేష్, దుసరి శ్రీకాంత్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చండూరుః** మండల పరిధిలోని బంగారిగడ్డ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నల్లగొండ లోన్స్ హబ్ సుంకరి శివ ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళామనులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు గ్రామ సర్పంచ్ బోయపల్లి సునీత శ్రీనివాసులు , జనగాం వెహికల్ ఇన్స్పెక్టర్ సుంకరి హహేష్ ముఖ్య అతిధిగా పాల్గొని బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ముగ్గుల పోటీలు దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో లోన్స్ హబ్ సుంకరి శివ, సుంకరి నర్సింహ్మా, జర్నలిస్టు ఎస్. చంద్రశేఖర్ , బోయపల్లి సందీప్ , రాము , లోకేష్, స్వామి , మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతోనే ఉల్లాసం

**ప్రజాపక్షం/చింతపల్లి :** క్రీడాలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని రుద్ర ఫౌండేషన్ చైర్మన్ యాచారం శివ వాత్సల్య అన్నారు. మండల పరిధిలోని వింజమూరు గ్రామంలో రుద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నితో పాటు, భోగి రోజు మహిళలక ముగ్గుల పోటీలు నిర్వహించారు. వాలీబాల్ టోర్నమెంట్లో మొదటి బహుమతిని నసర్లపల్లి జట్టు గెలుచుకోగా, ద్వితీయ మహుమతిని వింజమూరు జట్టు గెలుచుకుంది. మొదటి విజేతలకు పదివేల రూపాయల నగదు అందజేయగా, ద్వితీయ స్థానంలో గెలుపొందిన విజేతలకు ఐదువేల రూపాయల నగదు షీల్డులను అందజేయడం జరిగింది. యాచారం అలివేలు, దండేటికర్ విజయ్‌ప్రసాద్, ఆరెకంటి జంగయ్య, మిడిదొడ్డి లక్ష్మ య్య, ఆరెకంటి మురళి, విజయ్‌కుమార్, కోటేష్ పాల్గొన్నారు.

### సంక్రాంతి కానుకలు

**ప్రజాపక్షం/వలిగొండ :** పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన వృద్ధులకు ప్రతి సంవత్సరం ఇలాగే ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి తన ఫౌండేషన్ ద్వారా సంక్రాంతి కానుకలు అందజేశారు.



## క్రికెట్ పోటీలు ప్రారంభం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని ఎర్రబెట్టి తండా గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం ఎర్రబెట్టి తండా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, ఎర్రబెట్టి తండా సర్పంచ్ బానోత్ సరోజ చందు నాయక్ పాల్గొన్నారు.

## ఉరిశిక్ష వేయాలని ధర్నా



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండలం పెంచికల్‌పాడు గ్రామంలో ఐదేళ్ల పాపతో అసభ్యంగా ప్రవర్తించిన సిలువేరు ఎల్లయ్యకు ఉరిశిక్ష వేయాలని కోరుతూ బుధవారం పట్టణంలోని రైతు బజార్ ముందు బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, కచ్చితంగా ఉరిశిక్ష వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/నలగొండ టౌన్:** భోగి పండుగ వే ళ జిల్లా ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాస్ నేత అన్నారు. భోగి మకర సంక్రాంతి సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.భోగి మంటలతో పాత బాధలు దూరమై, కొత్త ఆశలు ప్రతి కుటుంబంలో చిగురించాలని రైతుల శ్రమకు గౌరవం తెలిపే ఈ పండుగ అందరికీ శుభప్రదంగా ఉండాలని ఆకాంక్షించారు.

## జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో మోడీ సర్కార్ వినాశకర పాలన కొనసాగిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య తెలియజేశారు.బుధవారం రోజున విద్యుత్ సంస్కరణల బిల్లు విబిజి రాంజీ చట్టం. నాలుగు లేబల్ కోళ్ల బిల్లులను నల్లగొండలోని శ్రీనగర్ కాలనీలో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కన్నెకంటి దుర్గాప్రసాద్. చిరబోయిన మహేష్ యాదవ్, నారీ లక్ష్మి,కొమ్మనబోయిన యాదగిరి,కన్నె కంటి లక్ష్మిప్రసన్న,చిరబోయిన మధు, నారి అరుణ్ దేవ్,అర్చన పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్

**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని



గ్రామంలో యూత్ క్రీడల్లో ముందుండాలని సహృదయంతో సొంత నిధులతో గ్రౌండ్ క్లీనింగ్ చేయించిన యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోగు హరి ప్రసాద్ యా దవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని యూత్ 15/1/2026 గురువారం ఉదయం ఎనిమిది గంటలకు వాలీబాల్ టోర్నమెంటు ప్రారంభమవుతుందని, గ్రామ యువత ఉత్సాహ భరితంగా క్రీడల్లో పాల్గొనాలని ప్రథమ బహుమతి షీల్డ్/3016 నగదు బహుమతి, ద్వితీయ బహుమతి షీల్డ్, 2016 నగదు బహు మతి, తృతీయ బహుమతి షీల్డ్, 1016 అందజేస్తామన్నారు.

# ఈ రంగ వల్లులు ఆడబిడ్డల కళారూపాలు

**- పోటీలో గెలుపు ఓటములు సహజం**
**- ఎంఎల్‌ఏ కూనంనేని**





**ప్రజాపక్షం/కొత్తగూడెం :** చక్కగా చూడముచ్చటి రంగులతో వేసిన ఈ ముగ్గులు ఆడ బిడ్డల కళారూపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. స్థానిక శేషగిరి భవన్, సిపిఐ కార్యాలయంలో రోడ్, 7 నెంబర్ బజార్, పంజాబ్ గడ్డ ఏరియాల్లో సిపిఐ ఆధ్వర్యంలో సంక్రాంతిని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన వారికి కూనంనేని బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ముగ్గుల పోటీలో గెలుపు ఓటములు సహజమని, ముగ్గుల వేసిన ప్రతీ ఒక్కరికీ బహుమతులు రావడం సాధ్యం కాదని, ముగ్గులో ఉన్న కళారూపాన్ని, రంగుల అమరిక, పండుగ శోభ ఉట్టి పడేలా వేసిన ముగ్గులను న్యాయ నిర్ణేతలు విజేతలను నిర్ణయిస్తారని చెప్పారు. బహుమతులు సాధించిన వారు మరింత కళాశోభితంగా ముగ్గులు వేసి ప్రతిభకు పదను పెట్టుకోవాలని, బహుమతులు రాని వారు కొత్త మెలుకులు నేర్చుకుని రాబోయే రోజుల్లో బహుమతులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. సంక్రాంతి పండుగ రైతులు, రైతు కూలీల పండుగని, శ్రమకి తగిన ఫలితం ఇళ్లకు చేరిన వేళ ఆనందోత్సాహాల నడుమ చేసుకునే ముచ్చటైన వేడుకని చెప్పారు. మారుతున్న కాలంలో ముగ్గులు వేయడం, కల్లాపులు చల్లడం, ఇల్లు అలకడం వంటివి తగ్గిపోయాయని, ఎక్కడ చూసినా ఫ్లోరింగ్, టైల్స్ కనిపిస్తున్నాయని చెప్పారు. ముగ్గులు వేయడం, అలకడం వంటివి చేయడం ద్వారా శాస్త్రోక్తమైన లాభాలు ఉంటాయని, శరీరంలోని అనేక నాడుల కదలికలు జరగడం ద్వారా ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఇలాంటి పర్వదినాల సందర్భంగా అయినా ముగ్గులు పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని, రాబోయే రోజుల్లో మరింత ఉజ్వల భవిష్యత్‌తో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సుమారు 300 మంది వరకు పాల్గొన్న ఈ ముగ్గుల పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేయడంతో పాటు కన్సోలేషన్ బహుమతులు, పోటీలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా,న్యాయనిర్ణేతగా మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, లక్ష్మి , కైసర్, షాహిన్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో భోగి మంటల సందడి





**ప్రజాపక్షం/వైరా:** కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పురావూరి శబరినాథ్ ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజామున నిర్వహించిన బోగి మంటలు వేడుక అంగరంగ వైభవంగా వైభవంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు పిడకలు వేసి బోగి మంటలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంక్రాంతి మూడు రోజుల పండుగలో భాగంగా తొలి రోజు బోగి వేడుకల సంబరాలు వైరాలోని గాంధీచౌక్‌లో అంగరంగ వైభవంగా ఆనంద కేరింతల మధ్య ఉత్సాహభరితంగా కొనసాగింది. చలిని సైతం లెక్కచేయకుండా యువత, మహిళలు , వృద్ధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. బోగి మంటల వేడుక సంప్రదాయబద్ధంగా సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పే విధంగా కొప్పురావూరి శబరినాథ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బోగి మంటలు వేసి దాని చుట్టూ మహిళలు, యువకులు, చిన్నారులు, పెద్దలు నృత్యాలు వేసి సందడి చేశారు. వ్యాపారాలు ఉద్యోగాల నిమిత్తం స్వస్థలాన్ని విడిచి వెళ్లి పండు గ సందర్భంగా ఇంటికి వచ్చిన ఇతర ప్రాంతాల్లో ఉండే వారు కూడా ఈ కార్యక్రమంలో హాజరై సంతోషంగా వేడుకలను జరుపుకున్నారు. హరిదాసుల కీర్తనలు గంగిరెద్దు ఆటతో హరిదాసుల పాటతో బోగి మంటలు వేడుక ఆధ్యాత్మిక శోభను అలుముకుంది. డుడు బసవన్నలు హరిలో రంగా హరి అంటూ దీవించే హరిదాసులు సన్నాయి డోలు వాయిద్యాలతో అనుగుణంగా ఆడే గంగిరెద్దులతో బోగి మంట వేడుక నేటి తరానికి సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పే విధంగా నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో లయన్స్‌క్లబ్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, మాజీ మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, వీరంశెట్టి సీతారాములు, నారపునేనిపల్లి సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ పెద్దలు ఈ కార్యక్రమానికి హాజరై వేడుకను తిలకించారు. ఈ కార్యక్రమంలో వనమా చిన్ని, కొప్పురావూరి కృష్ణమూర్తి, కొప్పురావూరి ఝాన్సి, రాణి, కొప్పురావూరి ప్రవళిక, మిట్టపల్లి నాగి, యండ్రపుడి శివశంకర్, నాయుడు వరుణ్, మాలె ఉదయ తేజ, కొణతాలపల్లి సుజిత్, రంగా సింహాద్రి, కొల్లా రాంబాబు, నూకల వా సు, వేముల కిషోర్, తెల్లాకుల సందీప్, సుగ్గల మాధవి, మిట్టపల్లి మహాలక్ష్మి , మౌనిక, అనూష, మిట్టపల్లి సౌమ్య, రూప పాల్గొన్నారు.


# మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాల కందించాలి

**-మాజీ ఎంఎల్‌ఏ గుమ్మడి నరసయ్య**



**ప్రజాపక్షం/కారేపల్లి:** మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాల కందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని మాజీ ఎంఎల్‌ఏ గుమ్మడి నరసయ్య అన్నారు. బుధవారం స్వగ్రామమైన గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్, పివైఎల్, పిఓడబ్ల్యూ, పిడిఎస్‌యు సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలోని మహిళలందరూ ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ఈసందర్భంగా క్రికెట్, వాలీబాల్‌తో పాటు పలు రకాల పోటీలను ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం స్థానిక సర్పంచ్ గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన ఉత్సవ ముగింపు వేడుకలలో మాజీ ఎంఎల్‌ఏ గుమ్మడి నరసయ్య, సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర నాయకులు పోటు రంగారావులు మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు పండుగలు మన సాంప్రదాయానికి ప్రతీకలని, మన సంస్కృతి మనతోనే ఆగిపోకుండా భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా పిల్లలకు మన పండుగల యొక్క విశిష్టతను వివరించాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు చంద్ర అరుణ, గుమ్మడి అనురాధ, గోకినపల్లి లలిత, సత్తిరెడ్డి, కోయ్యల శ్రీను, బాలు, పృథ్వీ, రాకేష్, మోహన్‌రావు, సందీప్, బిక్కసాని భాస్కర్, సక్రు, వేములపల్లి వీరన్న, అనసూర్య, రంగ్య, మొగిలి వెంకన్న పాల్గొన్నారు.

# సంక్రాంతి శుభాకాంక్షలు : కూనంనేని



**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజానికానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నూతన ఏడాదిలో వచ్చే తొలి తెలుగు పండగు సంక్రాంతి అని, ఈ సంక్రాంతి పాడిపంటలు, రంగ వల్లులు, గాలిపటాలు, పిండి వంటలు, కొత్త అల్లుల్లు, పిల్లలు పెద్దలతో నూతన శోభతో నిండుకుని ఉంటుందని చెప్పారు. ఇది రైతుల, రైతు కూలీల సంబురమని చెప్పారు. ఈ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతీ ఒక్క కుటుంబం ఆనందాలు విలసిల్లాలని, రంగవల్లుల వలే జీవితాలు సప్తవర్ణమయం కావాలని అకాంక్షంచారు. ప్రతీ ఒక్కరూ నూతన శోభతో, ఆందంతో జీవితాలను గడపాలని అన్నారు.

# ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి యం జ్యోతి పిలుపునిచ్చారు. బుధవారం ములకలపల్లి మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఐద్వా జాతీయ మహాసభల సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించి ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా రాజకీయ, ఆర్థిక రంగాలలో రాణించాలని పాలకవర్గాలు మహిళలకు ఇంకా ఎక్కువ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 25 నుండి హైదరాబాద్ మహా నగరంలో జరగనున్న ఐద్వాఅఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి పాయం అమల, సర్పంచ్ వగ్గెల రాధ, ఊకే పావని, మడివి వెంకటమ్మ, మడివి ఇందిర, కోర్స లావణ్య, జక్క సరోజినీ, మట్ల పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండల పరిధిలోని పడమట నరసాపురం గ్రామ క్రీడా మై దానం (దండుమిట్ట తండా)లో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. వేదికగా గత రెండు రోజులుగా ఎంతో ఉత్సాహంగా సాగిన గ్రామ స్థాయి క్రికెట్ టోర్న మెంట్ నేడు అత్యంత వైభవంగా ముగి సింది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 8 జట్లు పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని క్రీడాకారులు ప్రదర్శించాయి. పోటాపోటీగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లలో అద్భుత ప్రతిభ కనబరిచిన జట్లు, ప్రథ మ బహుమతి విజేత వాసు 11 (వాసు 11) జట్టు, ద్వితీయ బహుమతి విజేత హనుమాన్ 11 (హనుమాన్ 11) జట్టు, తృతీయ బహుమతి విజేత జైశ్రీరామ్ జట్టులు కైవసం చేసుకున్నాయి. విజేతలకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సంగం లక్ష్మి కుమారి చిన్నారాజు (గ్రామ సర్పంచ్), లేళ్ల గోపాల్ రెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి (రామాలయ కమిటీ చైర్మన్), గోసు రామారావు (అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షులు) సంగం నాగరాజు, గ్రామ ముఖ్యులు పాల్గొని విజేతలకు నగదు పురస్కారాలు, షీల్డ్స్ అందజేస్తూ, యువత క్రీడల్లో రాణించడం గ్రామానికి గర్వకారణమని, ఈ టోర్నమెంట్‌ను ఎక్కడా ఎటువంటి ఆటంకాలు కలగకుండా, క్రమశిక్షణతో నిర్వహించిన దండుమిట్ట తండా మేనేజ్‌మెంట్ సభ్యులు గ్రామ పెద్దలు, క్రీడాకారులు ప్రత్యేకంగా అభినందించారు.

# రామదాసు జయంతి ఉత్సవాలకు రండి

**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆహ్వానం**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :**ఈ నెల 23 నుంచి జరగనున్న భక్తరామదాసు జయంతి ఉత్సవాలకు రావాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను నిర్వహాకులు అహ్వానించారు. బుధవారం హైదరాబాద్ నుంచి మధిర వెళ్తున్న భట్టి మండలం లోని పైనంపల్లి టోలో గేట్ వద్ద స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భక్తరామదాసు విద్వత్ కళా పీఠం ప్రతినిధులు కలిసి అహ్వాన పత్రిక ను అందించారు. ఈ నెల 23 నుంచి 25 వరకు జరిగే ఉత్సవాలలో పాల్గొనాలని కోరారు. ఉత్సవాల ఏర్పాట్లు, జరిగే కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, కొమ్మినేని రమేష్ బాబు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, జెరిపోతుల బాబి, విద్యుత్ కళాపీఠం, ప్రతినిధులు సాధు రాధాకృష్ణమూర్తి, పెండ్యాల గోపాలకృష్ణ మూర్తి, నంచర్ల దేవీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.